# మన చదువులు భేష్



**దేశ విద్యావ్యవస్థ బాగుందని అధిక శాతం యువత అభిప్రాయం**

**భవిష్యత్తులో మరింతగా పురోగమిస్తుందని ఆశాభావం**

**కానీ టీచర్లు, నాణ్యమైన కోర్సులు, సంస్థలకు కొరత ఉందని వెల్లడి**

**కృత్రిమ మేధ ముప్పు కాదు.. అవకాశమని స్పష్టీకరణ**

**అంతర్జాతీయ సంస్థ ఈటీఎస్ చేపట్టిన హెచ్ఆర్డీ సర్వేలో ఆసక్తికర వివరాలు**

సాక్షి, హైదరాబాద్: 'మన విద్యా విధానం మరింత బలపడాలి. స్కూల్ స్థాయి నుంచే ఉన్నత అవకాశాలు కల్పించే విధంగా బోధన సాగాలి. యువతకు కాలేజీ స్థాయిలో విస్తృత బోధన సదుపాయాలు కల్పించాలి'. ఇవీ మన విద్యారంగంపై సాధారణంగా వ్యక్తమయ్యే అభిప్రాయాలు. కానీ ఈ అభిప్రాయాలకు భిన్నంగా దేశ యువత స్పందించింది. ప్రపంచ దేశాలతో పోలిస్తే మన దేశ విద్యా విధానానికే జైకొట్టింది. కెరీర్ అవకాశాల కోణంలోనూ భవిత బేషుగ్గా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేసింది. టోఫెల్, జీఆర్ఈ తదితర పరీక్షల నిర్వహణ సంస్థ ఎడ్యుకేషనల్ టెస్టింగ్ సర్వీస్ (ఈటీఎస్) నిర్వహించిన సర్వేలో పలు ఆసక్తికర వివరాలు వెల్లడయ్యాయి. మొత్తం 18 దేశాల్లో యువతను సంప్రదించిన ఈ సంస్థ.. వారి అభిప్రాయాల ఆధారంగా మానవాభివృద్ధి నివేదికను విడుదల చేసింది. ఇందులో పలు అంశాలను స్పృశించింది.

### మన విద్యావ్యవస్థపై..

మన దేశ విద్యావ్యవస్థ బాగుందని ఈటీఎస్ సర్వేలో పాల్గొన్న 70% మంది అభిప్రాయపడ్డారు. అలాగే భవిష్యత్తులో విద్యావ్యవస్థ మరింత పురోగమిస్తుందని 78% మంది ఆశాభావం వ్యక్తం చేశారు. అదే సమయంలో అంతర్జాతీయంగా మాత్రం 30% మందే తమ విద్యావ్యవస్థ బాగుంటుందని.. భవిష్యత్తులో విద్యావ్యవస్థ పుంజుకుంటుందని 64% మంది పేర్కొన్నారు.

### నాణ్యమైన విద్య.. కష్టంగానే

మన విద్యా వ్యవస్థ బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేసిన యువత.. నాణ్యమైన విద్యను అందుకోవడం మాత్రం క్లిష్టంగా మారిందని ఆవేదన వెలిబుచ్చారు. కొన్ని వర్గాల వారే ప్రయోజనం పొందేలా విద్యావకాశాలు

మిగతా 2వ పేజీలో ▶

# మన చదువులు భేష్

### ఉద్యోగాల కొరత

### నూతన నైపుణ్యాలవైపు..

### ఏఐ.. అవకాశాల వేదిక

# కాలేజీల్లో తెలంగాణ నంబర్ 2

- ప్రతి లక్ష మంది విద్యార్థులకు అత్యధిక కాలేజీలున్న రాష్ట్రాల్లో దేశంలోనే రెండో స్థానం
- గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియోలో ఐదో స్థానం
- ఉన్నత విద్యపై నీతి ఆయోగ్ నివేదిక
- 2021-22 లెక్కలతో రిపోర్ట్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: కాలేజ్ డెన్సిటీలో దేశంలోనే తెలంగాణ ద్వితీయ స్థానంలో నిలిచింది. 'రాష్ట్రాలు, రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయాల ద్వారా నాణ్యమైన ఉన్నత విద్యా వ్యాప్తి' పేరుతో నీతి ఆయోగ్ సోమవారం ఒక నివేదిక విడుదల చేసింది. 2021-22లో తీసుకున్న లెక్కల ఆధారంగా పలు అంశాలను ఈ నివేదికలో వెల్లడించింది. కాలేజ్ డెన్సిటీ (18-23 ఏండ్ల మధ్య వయసు ఉన్న లక్ష మంది జనాభాకు ఉన్న కళాశాలల సంఖ్య సగటు)లో జాతీయ సగటు 30 ఉండగా, తెలంగాణ 52 కళాశాలలతో దేశంలో రెండో స్థానంలో ఉంది. 18-23 ఏండ్ల వయసు వారు ఉన్నత విద్య కోసం నమోదు చేసుకునే నిష్పత్తి(గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో)లోనూ తెలంగాణ ముందంజలో ఉంది. 2021-22లో ఈ నిష్పత్తిలో జాతీయ సగటు 28.4 శాతం ఉండగా తెలంగాణ 40 శాతంతో దేశంలో ఐదో స్థానంలో నిలిచింది. కాగా, 1950-51లో దేశంలో గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో 0.4 శాతం ఉండగా ఇప్పుడు 71 రెట్లు పెరిగిందని ఈ నివేదిక తెలిపింది.

# ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదులో తమిళనాడు, హిమాచల్, కేరళ టాప్

**» కాలేజీ సాంద్రతతో రెండో స్థానంలో తెలంగాణ**

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: 2021-22లో ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదు విషయంలో తమిళనాడు, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, కేరళ ఉత్తమ ప్రదర్శన కనబర్చాయని నీతి ఆయోగ్ నివేదిక వెల్లడించింది. స్థూల నమోదు నిష్పత్తి (జీఈఆర్)లో ఈ రాష్ట్రాలను 'అచీవర్స్' క్యాటగిరీలో పేర్కొంది. 'రాష్ట్రాలు, రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీల ద్వారా నాణ్యమైన ఉన్నత విద్య విస్తరణ' పేరుతో నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ భేరి సోమవారం ఈ నివేదిక విడుదల చేశారు. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం.. తమిళనాడు, గోవా, కర్ణాటకల్లోని యూనివర్సిటీల్లో విద్యార్థులు-అధ్యాపకుల నిష్పత్తి తక్కువగా ఉండగా.. ఝార్ఖండ్, బీహార్ వర్సిటీల్లో అధికంగా ఉంది. మరోవైపు జీఎస్‌డీపీలో బీహార్ ఉన్నత విద్యపై 1.56 శాతం వ్యయం చేస్తుండగా.. ఆ తర్వాతి స్థానాల్లో మణిపూర్, మేఘాలయ ఉన్నాయి. కాలేజీల సాంద్రత (ప్రతి లక్ష మంది అర్హులైన 18-23 ఏళ్ల మధ్య వయసు వారికి ఉన్న కళాశాలల సంఖ్య) విషయంలో 66 కర్ణాటకలో టాప్‌లో ఉంది. ఇది జాతీయ సగటు (2022లో 30) కంటే రెట్టింపు పైనే కావడం గమనార్హం. ఆ తర్వాతి స్థానాల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, కేరళ ఉన్నాయి. ఇక తక్కువ కాలేజీల సాంద్రత జాబితాలో మణిపూర్, బీహార్, ఝార్ఖండ్ ఉన్నాయి.